క్లుప్తంగా

బాబు మాయమాటలు నమ్మొద్దు



ఎన్నికల ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

పెద్దపంజాణి: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో చెప్పే మాయమాటలు నమ్మి మోసరాదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సలహాదారుడు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రాయలపేట పంచాయతీ పరిధిలోలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వెంకటేగౌడ, రెడ్డెప్పలను గెలిపించాలని కరపత్ర ప్రచారం చేశారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, ఎంపీటీసీ సరస్వతి, జిల్లా కార్యదర్శులు సుహేబ్, మాకయ్య, నాయకులు మునిరాజు, గుర్నాధరెడ్డి, పద్మనాభజెట్టి, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి

పలమనేరు: పట్టణ సమీపంలోని మొగిలిఘాట్‌లో జగమర్ల క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. ఇరువైపులా అడవి ఉండడంతో జింక హైవేను దాటుతున్న సమయంలో వాహనం ఢీకొన్నట్లు తెలుస్తోంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అటవీ అధికారులు అక్కడికి చేరుకుని జింక కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

బాబు వల్లే పింఛను కష్టాలు

బ్యాంకుల్లో పింఛన్ల సొమ్ము కోసం సామాజిక పింఛనుదారులు కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం కూడా బ్యాంకులకు పింఛనుదారులు పెద్ద సంఖ్యలో చేరుకోవడం, క్యూలలో గంటల తరబడీ నిలబడటం ఒక కష్టమైతే, సర్వర్లు మొరాయించడంతో మరింత ఇక్కట్ల పాలయ్యారు. వ్యయప్రయాలకోర్చి దూరప్రాంతాల నుంచి బ్యాంకులకు వచ్చిన పింఛనుదారుల్లో మధుమేహం, బీపీ, ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారు పడిన అవస్థలు వర్ణనాతీతం. చంద్రబాబు వల్లే తమకీ కష్టాలు, బాధలు అంటూ శాపనార్థాలు పెట్టారు. – (సాక్షి నెట్‌వర్క్)

- శాపనార్థాలు పెడుతున్న సామాజిక పింఛనుదారులు
- బ్యాంకుల్లో తప్పని క్యూలు
- పింఛన్ల కోసం పెరిగిన రద్దీతో అగచాట్లు
- బ్యాంకు, సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు



బైరెడ్డిపల్లె ఇండియన్ బ్యాంక్ వద్ద గుమికూడిన పింఛనుదారులు

అయప్పకు దేవుడే చూపిస్తాడులే..



నాయనా నాకు ఒళ్లు బాగా లేదు. బెంగళూరు ఆస్పత్రిలో చూపిచ్చుకొని ఇంటి కొచ్చినా. ఈనెల పింఛను బ్యాంకిలో ఇస్తామనిచెప్పిరి. నాకు ఐదుమంది పిల్లలున్నా నన్ను తోడుకొనివచ్చేకి ఎవరూ లేరు. ఏం చేసేదని ఊరినుంచి నడుచుకుని బ్యాంకికి వచ్చినా. అక్కడ గంట క్యూలో ఉంటే నా ఖాతా బ్లాక్ అయిందని చెప్పిరి. మళ్లీ నడుచుకుంటూ సచివాలయానికి పోయినా. అక్కడ వాళ్లు పింఛను ఇచ్చిరి. మళ్లీ నడుచుకొని ఇంటికి పోవాల. చిన్నప్పటి నుంచి చెప్పులేసుకునే అలవాటు లేదు. ఈ ఎండకీ దానికి అరికాళ్ల బొబ్బలొచ్చినాయి. ఇంటికాడ ఇస్తా ఉండే పింఛన్‌ని రాకుండా చంద్రబాబు చేసిన పనికి మాకు ఇన్ని కష్టాలు వచ్చాయి. అయప్పకు దేవుడు చూపిస్తాడులే. –చిన్నక్క, మిట్టపల్లె, బైరెడ్డిపల్లె

పింఛను కోసం నానాతంటాలు



ఇంటికి వచ్చి ఇచ్చే పింఛన్లను రాజకీయ కక్షతో అడ్డుకుని రాకుండా చేశారు. ఇప్పుడేమో పింఛన్ల సొమ్ము కోసం అవస్థలు పడతాందాం. పొద్దున 9 గంటలకు బ్యాంకుకు వస్తే మధ్యాహ్నం 3 గంటలకు పింఛను తీసుకున్నా. అకౌంట్ లాక్ అయిందని చెప్పారు. రూ.100 అకౌంట్‌లో డిపాజిట్ చేసి, ఆధార్ కార్డు జెరాక్స్ ఇచ్చి, నానా తంటాలు పడితే పింఛన్ సొమ్ము వచ్చింది. చాలా సేపు క్యూలో నిల్చోలేక అవస్థలు పడ్డాను. – నారాయణప్ప, బైరెడ్డిపల్లె

పింఛను కోసం 4 గంటల సేపు క్యూలో!



ఇంతకముందంతా ఒకటో తేదీకల్లా వలంటీర్లు పొద్దున్నే పింఛను డబ్బు ఇంటికి తెచ్చి ఇచ్చేవాళ్లు. ఇప్పుడు బ్యాంకుల్లో తెచ్చుకునేదానికి చాలా కష్టాలు పడతాందాం. పింఛన్ డబ్బు బ్యాంకు నుంచి తీసుకునేదానికి సుమారు 4 గంటల సేపు క్యూలో ఉండాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితి మళ్లీ మాకొద్దు. జగన్ మళ్లీ సీఎం అయితే ఈ బాధలు ఉండవు. మా ఉసురు చంద్రబాబుకు తగుతుంది. –లక్ష్మమ్మ, బైరెడ్డిపల్లె

మా ఉసురు చంద్రబాబుకు తగలక మానదు



నాకు ప్రతి నెలా వితంతు పింఛను నేరుగా ఇంటికి తెచ్చిచ్చేవారు. చంద్రబాబునాయుడు వలంటీర్లపై కక్ష కట్టి వాళ్లను దూరం చేసినాడు. పోయిన నెల సచివాలయానికి పోయి పింఛన్ తెచ్చుకున్నాం. ఈ నెల పింఛన్ బ్యాంకు ఖాతాలో వేసినారంట! 12కిలోమీటర్ల దూరంలోని రాయలపేట ఇండియన్ బ్యాంకుకు వస్తే పింఛన్ డబ్బు ఖాతాల్లో పడిందన్నారు. అయితే ఆధార్ లింకు లేనిదే ఇచ్చేది లేదన్నారు. పోనీ ఆధార్ లింక్ చేసుకోవాలని అడిగితే సర్వర్ బిజీ అని చెప్పినారు. ఏం చేయాలో దిక్కుతోచడంలా. మా ఉసురు చంద్రబాబుకు తగులుతుంది. మళ్లీ జగనే సీఎం కావాలని భగవంతుణ్ని మొక్కుతున్నా. – రాజమ్మ, కొత్తబూరగపల్లె, పెద్దపంజాణి మండలం

ఆటో చార్జీలకు అప్పు తీసుకున్నా



నేను పింఛను డబ్బుతో ఒంటరిగా బతుకుతాండా. ప్రతి నెలా వలంటీరు ఇస్తాంటే సంతోషంగా ఉండేది. నెలకు నాకు మందులకే వెయ్యి రూపాయలవుతాది. పింఛను డబ్బు ఈసారి బ్యాంకులో వేసినారంట. మా ఊర్లో బ్యాంకు లేదు. మా ఊర్నుంచి రామకుప్పం బ్యాంకుకు పోయేకాడికి ఆటోకి డబ్బులేక అప్పు తీసుకొనొచ్చినా. నెల నెలా మా వలంటీరు ఇంటికి వచ్చి పింఛను అందజేసేవారు. ఇప్పుడు రానుపోను సుమారు 30కిలోమీటర్లు. ఇబ్బందులు పడినా. – పుష్ప, 89 పెద్దూరు, రామకుప్పం మండలం

ఎంత కష్టం సామీ



ఇంతకుముందు వలంటీరు నేరుగా ఇంటికి వచ్చి పింఛను ఇస్తాండె. ఇప్పుడు బ్యాంకుకు పోయి చానాసేపు లైన్లో నిలబడి తెచ్చుకోవాలంటే వ్యవసాయం చేసుకునే మాలాంటోళ్లకు ఎంత కష్టం సామీ. ఓ రోజంతా టయిం దీనికే సరిపోతాది. చంద్రబాబు వల్లే ఈ బాధలు. – శాంతమ్మ, లింగాపురం, రామకుప్పం మండలం

గెలిపిస్తే ఎంపీ నిధులతో మరింత అభివృద్ధి



ఎన్టీఆర్ కాలనీలో కరపత్రాలు అందజేస్తున్న ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ దంపతులు

కుప్పం రూరల్: కేంద్రం నుంచి తెచ్చే ఎంపీ నిధులతో కుప్పం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని వై ఎస్సార్ సీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి ఎన్.రెడ్డెప్ప అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ దంపతులతో కలిసి కుప్పం మున్సిపాలిటీ 12వ వార్డులో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో అందజేస్తూ, ఎంపీగా తనకు, ఎమ్మెల్యే గా భరత్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుప్పం కోసం ఏది అడిగినా మంజూరు చేశారని, అభివృద్ధి జరిగిందంటే ఈ ఐదేళ్లలో మాత్రమేనంటే అతిశయోక్తి కాదన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులతో రైల్వేస్టేషన్, నేషనల్ హైవేస్ వంటి పనులు కుప్పంలో జరిగేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో దుర్గా పద్మిని, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, స్థానికులు పాల్గొన్నారు.అలాగే, గుడ్లనాయనపల్లి పంచాయతీ ఊరునాయునిపల్లె, కొత్తూరులో నాయకులు గిరిప్రసాద్, కదిరివేలు, గణపతి ఎన్నికల ప్రచారం చేశారు.

ప్రజలందరికీ మంచి చేశాం





ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, వి.కోట: ఓటర్లను అభ్యర్థిస్తున్న పావనీగౌడ

గంగవరం: ''నేను మీ అందరివాడిని..ఐదేళ్ల పాలనలో జగనన్న ఆశయాలకు అనుగుణంగా పని చేశా.. నియోజకవర్గ ప్రజలందరికీ ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి కోసం పాటు పడ్డాను.. ఈసారి మళ్లీ అవకాశం ఇస్తే ప్రజలకు మరింతగా సేవలు చేస్తాను.. ఆశీర్వదించండి.. ఆదరించి గెలిపించండి'' అని ఎమ్మెల్యే వెంకటేగౌడ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని గంద్రాజుపల్లె పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ప్రతి గ్రామంలో మహిళలు హారతులతో దీవించారు. వీధుల్లో ఇళ్ల ముందు కూర్చున్న అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరించారు. పింఛన్లు తీసుకున్నారా? అని వారిని ప్రశ్నించేసరికి..బ్యాంకులకు పోయి తెచ్చుకునేందుకు చానా ఇబ్బందులు పడుతున్నట్లు తాము పడిన ఇక్కట్లు నివేదించారు. దీనికంతా చంద్రబాబే కారణమంట కదా నాయనా! అని శాపనార్థాలు పెట్టారు. తమ ప్రభుత్వం మళ్లీ వస్తుందని, వలంటీర్లతో ఎప్పటిలాగే ఇళ్ల వద్దే అని సేవలూ అందిస్తామని వారిని ఎమ్మెల్యే అనునయించారు. చంద్రబాబు తెరవెనుక ఉండి ఇదంతా చేయించాడని, రాష్ట్రమంతా సామాజిక పింఛనుదారులు ఇలాగే ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్మార్గానికి కారణమైన బాబుని ప్రజలు ఎప్పటికీ క్షమించరన్నారు. ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని ప్రతి ఇంటా ఓటర్లను ఆయన అభ్యర్థించారు. పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, రాధాక్రిష్ణ, వైస్ ఎంపీపీ అదాంబాషా, సర్పంచులు మల్లికార్జున, రెడ్డెప్పరెడ్డి, ఎంపీటీసీలు భాస్కర్, నాగేంద్ర, పంచాయతీ నాయకులు ఆనందస్వామి, కిషోర్, దాదుల్లా, రెహమాన్ పాల్గొన్నారు.

భర్త గెలుపు కోసం భార్య ప్రచారం

వి.కోట: తన భర్తను గెలిపించాలని కోరుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ ఓటర్లను కోరారు. మండలంలోని కొంగాటం పంచాయతీలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో, కరపత్రాలను ఓటర్లకు అందజేశారు., ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తన భర్తతోపాటు చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను మరోసారి గెలిపించాలని కోరారు. టీడీపీ నాయకుల తప్పుడు హామీలను నమ్మి మోసపోరాదని, అభివృద్ధి అంటే ఏమిటో చేతల్లో చూపిన వెంకటేగౌడను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు దంపతులు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాలగురునాథ్, సర్పంచ్ అనితారెడ్డి, నాయకులు ప్రతాప్ రెడ్డి, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భరత్ గెలుపు కోసం..!

- పార్టీ నేతలతో తమ్ముడు ప్రచారం



కరపత్రం ఇచ్చి అభ్యర్థిస్తున్న శరత్ దంపతులు

రామకుప్పం: వైఎస్సార్ సీపీ కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్ గెలుపు కోసం ఆయన తమ్ముడు శరత్, తన భార్య విశృత, పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డితో కలిసి శుక్రవారం జోరుగా ప్రచారం చేశారు. మండల కేంద్రంతోపాటు విజలాపురం, మణీంద్రం, బందార్లపల్లె, కెంచనబళ్ల, గుట్టూరు తండా, పంద్యాలమడుగు, గొరివిమాకులపల్లె, 89 పెద్దూరు, బల్ల, ముద్దనపల్లె పంచాయతీలలో ఇంటింటా కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను, అలాగే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, తద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. కుప్పంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్న భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, పార్టీ నేతలు, కార్యకర్తలు, భరత్ అభిమానులు పాల్గొన్నారు.

శాంతిపురం మండలంలో..



పొలం పనులు చేస్తున్న వారిని ఓట్లు అభ్యర్థిస్తున్న రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, పెద్దన్న

శాంతిపురం: ఎమ్మెల్యేగా భరత్, ఎంపీగా రెడ్డెప్పలను గెలిపించాలని కోరుతూ రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యంలో చౌడంపల్లెలో ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే గుండిశెట్టిపల్లెలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసులు, కడపల్లెలో మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, ఇందిరానగర్, నిమ్మనపల్లె, క్రిష్టేపల్లెలో రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న తదితరులు కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు.

వడగండ్ల వాన బీభత్సం



వి.కోట: వి.కోటలో శనివారం మధ్యాహ్నం వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. పెనుగాలుల ధాటికి మండలంలో మామిడి, అరటి పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు వర్షం మూలాన వాతావరణం చల్లబడింది.

వెంకటేగౌడ, రెడ్డెప్ప గెలుపు కోసం..!



బైరెడ్డిపల్లె: ఉపాధి హామీలతో మాట్లాడుతున్న ఎంపీపీ రెడ్డెప్ప

పలమనేరు: మున్సిపాలిటీలో ఆయా వార్డు కౌన్సిలర్లు, మండలంలో పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే అభ్యర్థిగా వెంకటేగౌడను గెలిపించాలని కోరుతూ శుక్రవారం కరపత్ర ప్రచారం చేశారు. కరిడిమొడుగులో మండల కన్వీనర్ బాలాజీనాయుడు, సర్పంచ్ చిట్టి, గొల్లపల్లెలో పంచాయతీ నాయకులు, పట్టణంలో షర్మిల, హయాత్‌బాషా, హైదర్‌బాషా, షబ్బీర్‌ఖాన్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.



కరిడిమొడుగులో ఎన్నికల ప్రచారం

బైరెడ్డిపల్లె: వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఎం.కొత్తూరు, గడ్డూరు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి ఎన్నికల ప్రచారం చేశారు. ఎం.కొత్తూరు సమీపంలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, వైస్ ఎంపీపీలు రూప, నారాయణస్వామి, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు రాజప్ప, బాలక్రిష్ణగౌడు, చంద్రమౌళి, దేవేంద్రరెడ్డి, వెంకటేష్, జ్యోతమ్మ, రమణారెడ్డి, ఎంపీటీసీలు వినాయకం, నాగరాజు, రవీంద్రమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గంగవరం: పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, అన్ని పంచాయతీల నాయకులు ప్రచారం చేశారు.

క్లుప్తంగా

10న హుండీ లెక్కింపు

కాణిపాకం: కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థాన హుండీని ఈనెల 10న లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ వెంకటేశ్వరులు తెలిపారు. ఆలయ ఆవరణలో ఆరోజు ఉదయం 7 గంటలకు లెక్కింపు ప్రారంభమవుతుందన్నారు. అధికారులు, భక్తులు పాల్గొనవచ్చునని ఆయన పేర్కొన్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు



వేరుశనగ అలంకరణలో విరూపాక్షి మారెమ్మ

పుంగనూరు: పట్టణంలోని బస్టాండు సమీపంలో గల విరూపాక్షి మారెమ్మ ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారిని వేరుశనగ గింజలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి పూజలు చేసి గ్రహదోష నివారణ పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి నెయ్యితో దీపాలు వెలిగించారు.

ఓటు హక్కు వజ్రాయుధం



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

చౌడేపల్లె: ప్రజాస్వామ్య భారతదేశంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని ఏపీఎం సర్వోత్తమరెడ్డి సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఉపాధి సిబ్బంది, వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది, వీఓఏలు కలిసి ఓటు హక్కు వినియోగం, సమైక్య ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లోని ప్రజలు నిస్వార్థంగా రానున్న ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జేఈ ధనుంజయుడు, టీఏలు అమరనాథ్, సయ్యద్‌బాషా, సీసీలు మునిరత్నం, నూర్‌అహ్మద్ పాల్గొన్నారు.

కాణిపాకంలో వడగళ్ల వాన



వడగళ్లు పడిన ప్రాంతం

కాణిపాకం: కాణిపాకంలో శుక్రవారం వడగళ్ల వాన కురిసింది. ముందుగా బలమైన ఈదురుగాలులు వీచాయి. ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షం మొదలైంది. ఈక్రమంలో కొంతసేపు వడగళ్లు పడ్డాయి. దీంతో వాతావరణంలో కాస్త చల్లదనం ఏర్పడింది. ప్రజలు కాస్త ఎండ నుంచి ఉపశమనం పొందారు.

బోయకొండ గంగమ్మకు రాహుకాల అభిషేక పూజలు



చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయంలో అమ్మవారికి శుక్రవారం రాహుకాల అభిషేకపూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు అమ్మవారి గర్భాలయాన్ని శుద్ధిచేశారు. రాహుకాల సమయంలో సంప్రదాయరీతిలో అర్చనలు, అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా బంగారు నగలు, రంగురంగుల పూలతో ముస్తాబు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో పవిత్ర తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నప్రసాదాలు ఏర్పాటుచేశారు.

గర్భిణులు ఆరోగ్య సలహాలు పాటించాలి



మత్యంలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ వినయ్‌కుమార్

తవణంపల్లె: గర్భవతులు ఆరోగ్య సలహాలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని తవణంపల్లె వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం ఎగువ తవణంపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అదేవిధంగా ఎగువ మత్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. సీహెచ్ఓ రాజామణి, ఆరోగ్య కార్యకర్తలు సుబ్రమణ్యంరెడ్డి, శ్రీనివాసులు, తులసమ్మ, శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పీలు ఝాన్సీ, భార్గవి, డీఈఓ విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎగువ తవణంపల్లెలో డాక్టర్ ప్రియాంక

బంగారుపాళెం: కేజీ సత్రం స్టేట్‌బ్యాంకులో పింఛన్ల కోసం వేచివున్న వృద్ధులు



సంతగేటు ఎస్‌బీఐ వద్ద పడిగాపులు కాస్తున్న పింఛన్‌దారులు



మా ఉసురు తగులుతుంది

బ్యాంకుల్లో పింఛన్ల సొమ్ము కోసం సామాజిక పింఛనుదారుల కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం కూడా బ్యాంకులకు పింఛనుదారులు పెద్ద సంఖ్యలో చేరుకోవడం, క్యూలలో గంటల తరబడి నిలబడదం ఒక కష్టమైతే, సర్వర్లు మొరాయించడంతో మరింత ఇక్కట్ల పాలయ్యారు. వ్యయప్రయాసలకోర్చి దూరప్రాంతాల నుంచి బ్యాంకులకు వచ్చిన పింఛనుదారుల్లో మధుమేహం, బీపీ, ఇతర రుగ్మతలతో బాధపడుతున్న వారు పడిన అవస్థలు వర్ణనాతీతం. ప్రతినెలా ఒకటో తేదీ వేకువజామునే వలంటీర్లు తలుపుతట్టి పింఛన్ చేతికి ఇచ్చేవారు. చంద్రబాబు వలంటీర్ల వ్యవస్థపై తన అనుకూల వ్యక్తులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వారి సేవలను ప్రజలకు దూరం చేయడంతో తమకీ కష్టాలు, బాధలు అంటూ చంద్రబాబుకు మా ఉసురు తగులుతుందంటూ శాపనార్థాలు పెట్టారు.

ఈ పాపం ఊరికే పోదు



పింఛన్లు ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్న వలంటీర్లను రాకుండా చంద్రబాబు అడ్డుకున్నాడు. మా కష్టాలు చూసి బాబుకు ఆనందంగా ఉందేమో.. ఐదేళ్లుగా ఇంటి వద్దకే వచ్చి వలంటీర్లు పింఛన్ అందించే వారు. గత నెల నుంచి పింఛన్ పొందడం కష్టంగా మారింది. దీని కారణమైన చంద్రబాబు, అతని అనుచరులకు మా ఉసురు తప్పక తగులుతుంది. –నారాయణరెడ్డి, చల్లావారిపల్లె, సదుం

మాగోడు తగులుతుంది



ప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటి తలుపులు తట్టి పింఛన్ నగదు ఇచ్చేవారు. చంద్రబాబు వలంటీర్ల ద్వారా పింఛన్ ఇవ్వకుండా అడ్డుకుని ఎండలో అవస్థలు పడే దుస్థితి తీసుకొచ్చారు. బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నాం. చంద్రబాబు కుట్ర రాజకీయాలతో వలంటీర్ల నిస్వార్థ సేవలను ముసలోళ్లకు దూరం చేశారు. ఈ పాపం ఊరికేపోదు. –వనజాక్షి, చిన్నవెంకటంపల్లె, ఐరాల

ఈ అవస్థలు తప్పవా..



ప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్ ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. ఈ సారి బ్యాంకుకు వచ్చి తీసుకోవాలన్నారు. బ్యాంక్ ఉన్న కేజీ సత్రంకు ఐదు కిలో మీటర్లు దూరం ఉంది. నడిచి మాలాంటి ముసలోళ్లం ఎలా వెళ్లాలి? నాకు 70 సంవత్సరాలు. ఆరోగ్యం బాగాలేదు. అంతదూరం నడవలేను. మందులకు కూడా చేతిలో చిల్లి గవ్వలేదు. చంద్రబాబు ముసలోళ్లపై ఇంత పగపట్టాడు. రెండు నెలల నుంచి పింఛన్ కోసం ఇబ్బందులు తప్పడంలేదు. మా ఉసురు బాబుకు తగులుతుంది. –శ్రీనివాసులు, బోడబండ్ల, బంగారుపాళెం

మాపై కక్ష ఎందుకు బాబూ..



ఇంటి వద్దకు వలంటీర్లు వచ్చి ఇచ్చే పింఛన్లను చంద్రబాబు అడ్డుకున్నాడు. ఇప్పుడు ఎండల్లో బ్యాంకు వద్దకు తిరిగి ఇబ్బందులు పడుతున్నాం. పండుటాకులపై ఇంత కక్ష ఎందుకు బాబూ. వలంటీర్ల సేవలను అడ్డుకుని మా కష్టాలు తెచ్చిన నీకు మా ఉసురు తగలకుండా పోదు. మాలాంటి ముసలోళ్లు బయట తిరగలేక అవస్థలు పడుతుంటే నీవు మటుకు హాయిగా ఉన్నావు. ఎన్నికల్లో నీకు బుద్ధి చెబుతాం. –మునిలక్ష్మమ్మ, భైరేశ్వరకాలనీ, తవణంపల్లె

అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్
- పాలకల పంచాయతీలో ఇంటింటా ప్రచారం

ఐరాల: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని పాలకల పంచాయతీలో శుక్రవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు సూపర్ సిక్స్ అంటూ వచ్చారని. 2014లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని గుర్తుచేశారు. జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను సామాన్యులకు చేరకుండా ఎలా అడ్డుకున్నారో అందరికీ తెలుసునని పేర్కొన్నారు. ఈసారి వలంటీర్లపై విషం కక్కి, అది కుదరకపోయేసరికి మాట మార్చి తాను ఈ వ్యవస్థను కొనసాగిస్తానని చెబుతున్నారని విమర్శించారు. జనబలం ఉన్న జగనన్నను ఓడించలేకనే బీజేపీ, జనసేన పార్టీతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. మీ కుటుంబాల్లో మంచి జరిగిందనుకుంటేనే ఓటు వేయమని ధైర్యంగా చెబుతున్న నేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను, ఎంపీ రెడ్డెప్పను గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు సాగర్‌రెడ్డి, నేతలు రమాదేవి, టెరిన్‌రెడ్డి, వినయ్ కుమార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శేషాద్రి, సురేష్‌రెడ్డి, ధనంజయ, ప్రసాద్, రామచంద్ర, వేణుగోపాల్ నాయుడు, హరీష్‌రెడ్డి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

అన్నిపల్లె ఘటనపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు

చౌడేపల్లె: మండలంలోని కాగతి పంచాయతీ అన్నిపల్లెకు చెందిన శివను దాడిచేసి గాయపరిచిన ఘటనలో ఇద్దరిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. అదేగ్రామానికి చెందిన గంగిరెడ్డి, సతీష్‌రెడ్డిలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



కేఎంకండ్రిగలో నేతల ప్రచారం

బంగారుపాళెం: వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆపార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండలంలోని కేఎం కండ్రిగ, వెలుతురుచేను పంచాయతీలలో ప్రచారం చేశారు. రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, జెడ్పీటీసీ సోమశేఖర్, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్ అహ్మద్, ఏఎంసీ చైర్మన్ సోమశేఖర్, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మొగిలీశ్వర్, పార్లమెంటరీ కార్యదర్శి రఘు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, సింగిల్ విండో డైరెక్టర్ అశోక్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుబ్రమణ్యం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డెప్ప, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు హిదాయత్, నేతలు కుట్టి, కామరాజు, షాకీర్, ఖాదర్‌బాషా, దామోదరం, జగదీష్, శైలేష్, ముబారక్ పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: రాబోవు ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ ఎం. సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాని ఆపార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం దిగువమాఘం పంచాయతీలోని గ్రామాల్లో, ఎ.గొల్లపల్లె, గాజులపల్లె, గోవిందరెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి జి.ప్రకాష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, ఎంపీపీ ప్రతాప్‌సుందరరాయల్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు. నేతలు గాంధీబాబు, రమణారెడ్డి, దిలీప్‌నాయుడు, శరత్‌రెడ్డి, రవిరెడ్డి, కిషోర్‌రెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, హరీష్, సుజిత్‌రెడ్డి, మురుగన్, పరదేశి, పార్థసారథిరెడ్డి, సాయిరెడ్డి, తేజారెడ్డి, సందీప్‌రెడ్డి, మధు, హరీష్, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



లక్ష్మీపురంలో లలితకుమారి ప్రచారం



దిగువమాఘం కాలనీలో హరిరెడ్డి



దిగువమాఘంలో ప్రతాప్‌సుందర్‌రాయల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి

సంక్షేమ సారథికి పట్టం కట్టాలి



పుంగనూరులో ఫక్రుద్దీన్‌షరీఫ్, సాజిదాబేగం



చదళ్లలో ప్రచారం చేస్తున్న 77 ఏళ్ల సర్పంచ్ గౌరమ్మ

పుంగనూరు: రాబోవు ఎన్నికల్లో సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని, పుంగనూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని బస్టాండులో సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, కౌన్సిలర్ సాజిదాబేగం ప్రచారం నిర్వహించారు. ముస్లిం యూత్ నాయకులు, కౌన్సిలర్ కిజర్‌ఖాన్, అస్లాంమురాధి, మమ్ము, అఫ్రిద్, మాలిక్, నయాజ్, ఆసిఫ్, మన్సూర్ కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలో పీఆర్‌ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, శరణ్, వరదారెడ్డి, పీఎల్.శ్రీధర్, రామకృష్ణ ప్రచారం చేశారు. చదళ్ల గ్రామంలో 77 సంవత్సరాల వయసు కలిగిన సర్పంచ్ గౌరమ్మ మహిళలను వెంటపెట్టుకుని ర్యాలీ చేసి ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో ఇర్ఫాన్, మన్సూర్, అప్సర్, ఇంతియాజ్, షరీఫ్, తకేషీర్, ఇమ్రాన్, బషీర్, షావాలి, ఆయిషా, జబీనా, మౌనిక, జుబేర్, దాదాపీర్ పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండల కేంద్రంలోని షావుకారు వీధి, వాల్మీకి వీధి ప్రాంతాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ ఉషారాణి, బోయకొండ కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం శుక్రవారం పులిచెర్లలో ఆపార్టీ నేతలు ఫ్యాన్ గుర్తు ఓటేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మురళీధర్, జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ నాథమునిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ముర్వత్‌బాషా, రాయల్‌మోహన్, సర్పంచ్ రాణెమ్మ, ప్రభాకర్, అమరనాథరెడ్డి, నిరంజన్‌రెడ్డి, శ్రీధర్,మహేశ్వరరెడ్డి, కేశవులునాయుడు, నాగయ్య, సైదులు పాల్గొన్నారు.



పులిచెర్లలో ప్రచారం



చెంచెంరెడ్డిగారిపల్లెలో ప్రచారం

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: చెంచెంరెడ్డిగారిపల్లె పంచాయతీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో సర్పంచ్ సుధారాణి, నేతలు సూర్యనారాయణరెడ్డి, రామనారాయణరెడ్డి, శ్రీనాథరెడ్డి, రవీంద్ర, లక్ష్మయ్య, దొరబాబు, సి.వి.రమణ, వెంకట్రామిరెడ్డి, చెంగల్‌రాయులుపాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: చిన్నఓబునపల్లె, అన్నిపల్లె, కాగతిలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నేతలు ఇంటింటా ప్రచారం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, మండల పార్టీ కన్వీనర్ అంజిబాబు, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌బాబు, ఎంపీటీసీ అపర్ణ, సర్పంచ్ షంషీర్ పల్గొన్నారు. అలాగే తెల్లనీళ్లపల్లెలో చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, రెడ్డి ప్రకాష్, ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీరాములు, రెడ్డెప్ప రెడ్డి ప్రచారం చేశారు.



సదుంలో నేతల ప్రచారం



తెల్లనీళ్లపల్లెలో దామోదరరాజు, మిద్దింటి కిషోర్

వాహనం ఢీకొని జింక మృతి

పలమనేరు: పట్టణ సమీపంలోని మొగిలి ఘాట్‌లో జగమర్ల క్రాస్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. ఇరువైపులా అడవి ఉండడంతో జింక హైవేను దాటుతున్న సమయంలో వాహనం ఢీకొన్నట్లు తెలుస్తోంది. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అటవీ అధికారులు అక్కడికి చేరుకుని జింక కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి



ఐరాల: మండలంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగుపడి ఆవు మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పేరయ్యగారిపల్లెకు చెందిన పాడి రైతు పార్థసారథినాయుడు తన పాడి ఆవును ఇంటి సమీపంలోని చెట్టుకు కట్టేశాడు. పిడుగుపాటుకు గురై పాడి ఆవుమృతి చెందింది. దాని విలువ రూ.70 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

నిత్యాన్నదానం, గోసంరక్షణకు విరాళం

కాణిపాకం: కాణిపాక శ్రీవరసిద్ధివినాయకస్వామి దేవస్థానంలోని నిత్య అన్నదానం, గోసంరక్షణకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన దాత రాంప్రసాద్ నగదు విరాళం అందజేశారు. అన్నదానానికి రూ.50వేలు, గోసంరక్షణ ట్రస్టుకు రూ. 50వేల చొప్పున అందజేశారు. వారికి ఆలయ అధికారులు దర్శనం భాగ్యం కల్పించారు.